# అక్రమ కట్టడాలపై జెసి ఆరా



**సంబేపల్లి, ఆగస్టు 4ప్రభాతవార్త:**

మండలంలోని మోటకట్ల గ్రామ సంబేపల్లి - వడ్లపల్లి రోడ్డు మార్గంలోని జగనన్న లేఔట్ కాలనీలో అక్రమ కట్టడాలపై గురువారం జెసి తమిమ్ అన్సారియా ఆరా తీశారు. జగనన్న కాలనీలో నిర్మించిన కట్టడాలను పరిశీలించారు. ఇందుకు సంబంధించి తహాశీల్దార్ మహేశ్వరి బాయ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో అక్రమ కట్టడాలను పరిశీలించాలని తెలియజేశారు. ప్రస్తుతం జగనన్న లేఔట్ హద్దులను గుర్తించి బౌండరీ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ప్రస్తుతం అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై అధికారం ఆరా తీశారు. ఇప్పటి వరకు ఇల్లులేని నిరుపేదలను గుర్తించాలని తెలియజేశారు. అటువంటి వారికి 90 డేస్ కింద అర్హతను బట్టి తదుపరి చర్యలను తీసుకోవాలని తెలియజేశారు. మిగిలిన అక్రమ కట్టడాలను తొలగించాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ మహేశ్వరి బాయ్, వీఆర్వోలు, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 05 ఆగస్టు 2022


# అధార్ అనుసందానానికి సహకరించండి : ఆర్డీఓ మురళి

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న ఆర్డీఓ మురళి

ఓటర్‌కార్డుకు ఆధార్ అనుసంధానంకు సంబంధించి రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. గురువారం సా యంత్రం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆధార్ అనుసంధానికి సంబంధించి రాజకీయ పార్టీ నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్‌కార్డు మార్పులు, చేర్పులకు సంబంధించి బిఎల్‌ఓలు ఇళ్ళ వద్దకు వచ్చినపుడు సహకరించాలన్నారు. ఓటర్‌కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆధార్‌కార్డు కీలకంగా ఉంటుందన్నారు. త్వరలోనే అధార్‌కార్డు మార్పులు, చేర్పులకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ ఉటుందన్నారు. రెవెన్యూ అధికారులు చొరవ చూపి ప్రతి ఇంటివద్దకు వెళ్ళి ఆధార్ అనుసంధానానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్లు సికె.శ్రీనివాసులు, విశ్వేశ్వరశాస్త్రీ, కళావతి, నాయకులు ఆర్‌జె.వెంకటేష్, సురేంద్రయాదవ్, పర్వీన్‌తాజ్, సిపిఐ క్రిష్ణప్ప, ఆర్ఐ రమణారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధన దిశగా భూ రీసర్వే పనులు

## భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వేపై కలెక్టర్లతో సమీక్షించిన సీసీఎల్ఏ సాయిప్రసాద్

**కడప, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



రెవెన్యూ భూముల స్వచ్ఛీకరణలో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే పనులు జిల్లాలో లక్ష్య సాధన దిశగా సాగుతున్నాయని.. కలెక్టర్ విజయ్ రామరాజు తెలిపారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలనా శాఖ కమీషనర్ సాయిప్రసాద్.. సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి.." జగనన్న శాశ్విత భూ హక్కు - భూ రక్ష" పథకం కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ విజయ్ రామరాజుతో పాటు జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. జిల్లాలో జరుగుతున్న రీ సర్వే పనుల పురోగతిని సీ.సీ.ఎల్.ఏ. కమిషనర్ సాయి ప్రసాద్‌కు తెలిపారు. జిల్లాలో రీ సర్వే పనులు ప్రణాళికాబద్దంగా లక్ష్య సాధన దిశగా వేగవంతంగా చేపడుతున్నామన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న మూడు రెవెన్యూ డివిజన్లతో పాటు.. నూతనంగా ఏర్పాటు కానున్న పులివెందుల రెవెన్యూ డివిజన్ కు సంబంధించి కూడా రెవెన్యూ పరిధులను నిర్దేశించి సర్వే పనులు చేయాల్సి ఉందన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు రీ సర్వే ద్వారా భూ రికార్డుల స్వచ్ఛీకరణ ప్రక్రియను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేస్తామన్నారు. అంతకు ముందు విసి ద్వారా సీసీఎల్ఏ కమిషనర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. "జగనన్న శాశ్విత భూ హక్కు - భూ రక్ష" పథకంలో భాగంగా.. ఆయా జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూ రికార్డుల స్వచ్చీకరణ, రీసర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూ సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. భూ రికార్డుల స్వచ్చీకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అప్ డేట్ చేసిన రికార్డులను అనుసరించి భూ సర్వే పనులను చేపట్టాలన్నారు. రీసర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వేపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా.. భూమి హక్కుదారులకు సర్వహక్కులు అందేలా.. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా రీసర్వేపై జిల్లా కలెక్టర్లు, జేసీలు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని ఆయన తెలిపారు. జిల్లాల్లో ఎక్కడా కూడా.. బియాండ్ ఎస్.ఎల్.ఏ. లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూముల సర్వే కోసం స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని.. తాత్సారం చేసే సర్వే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఎడి ఏ. కనక ప్రసాద్ రావు, ఎస్డీసి ఎల్.ఏ. శాంతమ్మ, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్దేశించిన పనుల్లో పురోగతి సాధించే దిశగా

# అధికారులు లక్ష్యాలను పూర్తి చేయాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది



**రాయచోటి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

ప్రభుత్వం నిర్దేశించిన పనులలో పురోగతిని సాధించే దిశగా, ఆయా శాఖలు లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కమీషనర్ కోనశశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఉపాధి హామీ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లిఅన్నమయ్య జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ గిరీష పిఎస్, డ్వామా పిడి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ పివి ప్రసన్న కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ సురేష్ కుమార్, డిపిఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం గ్రామపంచాయతీల్లో అమలు, పారిశుద్ద్యం, మరుగుదొడ్ల నిర్మాణాలు, కాంపోనెంట్ నిధులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపడుతున్న గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్కు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్, ఏ ఎం సి యు భవనాలు, సిమెంట్ ఇండెంట్, సిమెంట్ సప్లై, లేబర్ మొబిలైజేషన్, అమృత్ సరోవర్ వర్క్స్, వైయస్సార్ జగనన్న స్వచ్ఛ భూ హక్కు, భూ రక్షా పథకం, టాక్స్ కలెక్షన్, నాన్ టాక్స్ కలెక్షన్ తదితర అంశాలపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కమీషనర్ కోనశశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. వారు మాట్లాడుతూ పల్లెల్లో సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యంగా పని చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టడంతో పాటు ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలను వేరుచేస్తూ గ్రామాలను ఆదర్శవంతంగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి తోడ్పడుతున్నామన్నారు. ప్రతి వారం ప్రగతిని ఆయా శాఖల అధికారులు కనబరచేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణాలకు అవసరమైన సిమెంట్‌ను కోరిన విధంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణాలను సాధ్యమైనంత వేగంగా చేయాలని కోరారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ స్వచ్ఛమైన వాతావరణంలో జీవనం సాగించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. హెచ్‌డబ్ల్యూపిసి షెడ్లు వల్ల గ్రామంలో ఎక్కడ చెత్తా చెదారం ఉండకుండా గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా లేబర్ టర్నోవర్ పెంచడానికి చర్యలు చేపట్టాలని డ్వామా పిడికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# చెత్త సేకరణ పన్ను విధానంపై దద్దరిల్లిన సభ

## చర్చించకుండానే ర్యాటిఫై చేయడం ఏమిటని సభ్యులు ఆగ్రహం

## జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాధ్ రెడ్డి, కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్

**కడప కార్పొరేషన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



చెత్త సేకరణ పై విధించే పన్నుల విధానం కారణంగా ప్రజల్లో అసంతృప్తి ఏర్పడింది. మంచి సర్వీస్ ఇచ్చినప్పుడే పనులు సక్రమంగా, సంతోషంగా ప్రజలు కట్ట గలరు. ఈ విషయంపై కూలంకషంగా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ రెడ్డి, కార్పొరేటర్లు పాకా సురేష్, మక్బూల్ భాష, షఫీ, శంషీర్ లు అభిప్రాయపడ్డారు. మేయర్ సురేష్‌బాబు అధ్యక్షతన గురువారం కడప నగర పాలక సంస్థలో సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా సభ్యులు లేచి నిలబడి జాతీయ గీతం ఆలపించారు. ఇటీవల మరణించిన కార్పొరేటర్ ఆనంద్, అధికారి ముని కుమార్, అటెండర్ సాయిబాబులకు సంతాపం తెలిపారు. సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తిరిగి సభ ప్రారంభం అయింది. ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్‌ను కడపలో నగరంలో స్థాపిస్తునట్లు, వారికి సరిపడా భూమి కేటాయించడం, కడప నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థపదార్థాలను క్రమం తప్పకుండా సరఫరా చేయడానికి ప్రాజెక్ట్ డెవలప్పర్స్ తో ఒప్పందం కుదుర్చుకోవడం వంటి అంశాలు పై సభ్యులకు అవగాహన కల్పించాలని కార్పొరేటర్ పాకా సురేష్ సభలో లేవనెత్తారు. చర్చించకుండానే ర్యాటిఫై చేయటమేమని నిలదీశారు. అజెండాలో ఉన్న అంశాలన్నీ ర్యాటిఫై చేస్తే ఇక సమావేశాలు ఎందుకని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సభలో పాయింట్ లేవనెత్తారు. ప్రాజెక్టు గురించి సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు చేసిన తప్పిదాలకు మేయర్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే రవి రెడ్డి అనడంతో సభ గల్లుమంది. ప్రభుత్వ ఆదేశాల మేరకే ప్రకారమే నిర్ణయం తీసుకున్నట్లు మేయర్ సురేష్ బాబు సభకు సమాధానమిచ్చారు. కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ ప్రాజెక్టుకు ఇంకా పదం కేటాయించలేదని సభలో వెల్లడించారు. సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా సభ్యులను కోరారు. ఏ నిర్ణయమైనా ప్రజాస్వామ్యబద్దంగా జరగాలని మరో సభ్యులు మక్బూల్ భాష అన్నారు. అనంతరం చెత్త సేకరణ పై సభలో చర్చ జరిగింది. చెత్త సేకరణ పై పన్నులు విధించే విధానంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంచి సర్వీసు ఇవ్వకుండానే పన్నులు వసూలు చేయడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని సభ్యులు పాకా, మక్బుల్, షఫీ, శంషీర్ అన్నారు. చెత్త పై పన్నులు వసూలు నిలిపి వేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సభలో అన్నారు. ఈ విషయంపై కూలంకషంగా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అంజాద్ భాష, సురేష్ బాబు పేర్కొన్నారు. అనంతరం అద్దె భవనాల లీజ్ విషయంపై చర్చ జరిగింది. లీజ్ ఈ విషయంపై కొంతమంది సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థకు సంబంధించిన షాపురూముల లీజు కాలపరిమితి 25 సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన ఈ విషయంపై చర్చించారు. ఈ విషయంపై కూలంకషంగా చర్చించాలని నిర్ణయించారు. ఐదుగురితో కూడిన కమిటీ ఏర్పాటు చేయాల్సిందిగా సభకు సూచించారు. మరో సభ్యులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ డివిజన్లో పరిశుద్ద కార్మికుల కొరత ఉందన్నారు. చెత్త ఆటోలు సక్రమంగా రావడం లేదని తెలిపారు. అందరికీ సమానమైన చెత్త పన్ను విధించాలని సూర్యనారాయణ సభకు సూచించారు. అనంతరం పలువురు మహిళా కార్పొరేటర్లు తమ డివిజన్ల లోని సమస్యలు సభ దృష్టికి తెచ్చారు. పరిశుద్ధం సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లు సయ్యద్ ముంతాజ్ బేగం, బండి నిత్యానంద రెడ్డి, కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ నంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్

## ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త**



బొజ్జావారిపల్లెలో నూతన పెన్షన్ బుక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల,

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ రథసారధిగా 5 కోట్ల ప్రజల ఆశాజ్యోతిగా కొనియాడబడుతున్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని బొజ్జావారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతిలోని పలువురు పెన్షన్‌దారులకు నూతన పెన్షన్‌ను అందజేశారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలు అందరికి అందుతున్నాయని, ఎక్కడికి వెళ్లినా అత్యంత అద్భుతంగా వైసిపి ప్రభుత్వాన్ని కొనియాడుతున్నారని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇన్ని పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిదిగా సంక్షేమాల రథసారధిగా రాష్ట్ర ప్రజల చేత కొనియాడబడుతున్నారని అన్నారు. అదేవిధంగా రైతుల సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పథకాలలో మేటి ముఖ్యమంత్రికి జేజే వందనాలతో రాష్ట్ర ప్రజలు కొనియాడబడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన కొన్ని పథకాలకంటే అధనంగా ఎన్నో పథకాలను ఏర్పాటు చేసి ప్రజా సంక్షేమ రూపకర్తగా గుర్తింపబడ్డారని అన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు మండలంలో నిరుపేదలకు అండగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తున్నదని, ప్రతిఒక్క నిరుపేదకు కరవు బియ్యం, పెన్షన్, వారి వారి ఇళ్లకే చేరుతూ, దళారులు లేకుండా పథకాలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతున్నదని పారదర్శకత పాలన అంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలు అభివర్ణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, మామిళ్ల సుబ్బయ్య, సుబ్రమణ్యంతో పాటు ఎంపిడిఓ నాగార్జున, తహశిల్దారు రామ్మోహన్, వెలుగు రవి, ఎపిఓ కోటపాటి ఉమామహేశ్వర్, రమేష్, వినోద్ కన్నా, మహిళలు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేట మున్సిపాలిటిలో ఎసిబి సోదాలు

## టౌన్‌ప్లానింగ్ విభాగంలో రాత్రి 9 గంటల వరకు రికార్డుల పరిశీలన

## ఎవరిని అనుమతించని అధికారులు



మున్సిపల్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎసిబి డిఎస్‌పి కంజాక్షయన్, సిఐలు ఎల్లమరాజు, కృష్ణమరాజులు, నిర్మాణుష్యంగా మున్సిపల్ కార్యాలయం

**రాజంపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త**

రాజంపేట మున్సిపాలిటిలో ఎసిబి అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపాలిటిల్లోని టౌనుప్లానింగ్ విభాగంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేంతవరకు సోదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎసిబి డిఎస్‌పి కంజాక్షయన్, సిఐలు ఎల్లమరాజు, కృష్ణమరాజు, ఎస్ఐ నగేష్ మొత్తం 15 మంది సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సోదాలు ప్రారంభం కాగా అత్యంత గోప్యంగా ఉంచారు. సాయంత్రం ఎసిబి అధికారుల దాడుల విషయం బయటకు వచ్చింది. టౌనుప్లానింగ్ విభాగంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు సమాచారం. ఎప్పటి నుంచి టౌనుప్లానింగ్ విభాగంలో రికార్డులను తనిఖీ చేశారన్నది స్పష్టం తెలియరాలే దు. ప్రధానంగా ఇళ్లు, కమర్షియల్ కట్టడాల ప్లాన్‌ల ను పరిశీలించినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం అనుమతులు ఇచ్చారా లేదా అన్న విషయం పరిశీలించినట్లు సమా చారం. ఆ మేరకు ప్రభుత్వ ఖజానాకు సొమ్మును చెల్లించారా లేదా అన్న రికార్డులు కూడ పరిశీలించినట్లు తెలుస్తోంది. ప్రతి కట్టడంలోను సెట్‌బ్యాక్స్ పాటించారా లేదా అని కూడ పరిశీలించినట్లు సమాచారం. రాజంపేట మున్సిపాలిటిలోనే తనిఖీలు చేయడం వెనుక అధికారులకు దిక్కుతోచడం లేదు. రాష్ట్రంలో ఎంపిక చేసిన మున్సిపాలిటిల్లో టౌనుప్లానింగ్ విభాగాలను తనిఖీ చేశారు. ఎంపిక చేసిన మున్సిపాలిటిల్లో అవినీతి అక్రమాలు జరిగాయా లేక ర్యాండంగా తనిఖీలు చేశారా అన్నది స్పష్టం చేకూరాల్చి ఉంది. ఎసిబి అధికారుల తనిఖీ సమయంలో కార్యాలయంలోకి వచ్చినప్పటి నుంచి రాత్రి 8.30 గంటల వరకు కూడ ఎవరిని బయటకు పంపలేదు. మున్సిపల్ కమిషనర్ ఎన్.జనార్దన్‌రెడ్డితో సహా అన్ని విభాగాల సిబ్బంది అలాగే ఉండిపోయారు. తనిఖీ చేసిన రికార్డుల వివరాలను ఎసిబి అధికారులు నమోదు చేసుకొన్నారు. రాత్రి పొద్దుపోయేంత వరకు తనిఖీలు జరుగుతూనే ఉన్నాయి. కార్యాలయంలోకి ఎవరిని అనుమతించకుండా స్థానిక పోలీసులతో పాటు ఎసిబి సిబ్బంది కూడ కాపలాగా ఉన్నారు. దీంతో రాజంపేట మున్సిపాలిటి టౌనుప్లానింగ్ విభాగంలో ఏమి జరిగిందోనన్న విషయం చర్చనీయాంశంగా మారింది. రికార్డులను లోతుగా పరిశీలిస్తుండడంతో ప్రభుత్వం ఎసిబి అధికారులకు మార్గదర్శకాలు పంపిందా అన్న సమాచారం వినిపిస్తోంది. టౌన్‌ప్లానింగ్ ద్వారా ఖజానాకు సమకూరుతున్న ఆదాయాన్ని పరిశీలించిన తర్వాత ఈ సోదాలు జరిగాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేడు ఎసిబి అధికారులు సోదాలపై అధికారికంగా సమాచారం వెల్లడిస్తేగాని అసలు విషయం తెలియదు.

# అర్హులైన పేదలందరికి నవరత్న పథకాలు

## గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

అర్హులైన వారందరికి నవరత్న పథకాలు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని 6వ వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డుల్లో నవరత్న పథకాల ద్వారా లబ్దిపొందుతున్న వారి ఇండ్లవద్దకు వెళ్ళి అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులుగా ఉండి పథకాలు అందని వారందరికి మళ్ళీ మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పెన్షన్లు, హౌసింగ్, నేతన్ననేస్తం, అమ్మఒడి, వాహనమిత్ర, విద్యాదీవెన లాంటి పథకాలు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 95శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. అనంతరం వార్డుల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకట చలపతి, కౌన్సిలర్లు ప్రసాద్, మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, భానుప్రకాష్, రేణుక, శారదారెడ్డి, తహశీల్దార్ సికె.శ్రీనివాసులు, డిఈ శిరీష, నాయకులు రఫి, ఎస్‌ఎ.కరీముల్లా, రఫి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో అన్నీ కష్టాలే పేద ప్రజలు బతికే పరిస్థితి లేదు..

## తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి,

**కడప వైద్య విభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



పెంచిన ఛార్జీలు తగ్గించాలి :బాదుడే బాదుడులో తెదేపా నాయకులు

పెంచిన ఛార్జీలను తగ్గించాలని కడప పార్లమెంటు తెదేపా అభ్యర్థి శ్రీనివాసరెడ్డి(వాసు), రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్దన్‌రెడ్డి, హరిప్రసాద్, కడప నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండా రెడ్డి, వికాష్ హరిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం కడప నగరంలో లాంతర్లు చేత పట్టుకొని భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ సీఎం జగన్ అస్తవ్యస్త పరిపాలనతో ప్రనజలపై భారం మోపి పెంచిన ధరలతో బాదుడే బాదుడు అని వ్యవహరిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మద్దతు తెలిపిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ముఖ్యమంత్రిని ఇంటికి పంపడానికి ముందు వరుసలో ఉన్నారన్నారు. ఉద్యోగులను సైతం మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసించే రాజు పులకేసి సినిమాలో మాదిరి సీఎం అన్ని వర్గాల ప్రజలను అన్ని రకాలుగా హింసిస్తున్నారన్నారు. స్థానిక టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, రాజా, చంద్ర, జలతోటి జయకుమార్, తెదేపా నగర ప్రధాన కార్యదర్శి, మైనార్టీ నాయకుడు జాకీరుద్దీన్, మగ్దుం బుఖారి,జమీల్, సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, నాసర్ అలీ, జియాఉద్దీన్, మాసాపేట శివ, సుబ్బరాయుడు, ఎంపీ సురేష్, జింకా శ్రీను, రామ్‌ప్రసాద్, కొండా సుబ్బయ్య, వరప్రసాద్, ప్రేమ్ కుమార్, సుధాకర్ యాదవ్, మహమ్మద్ ఖాజాపీర్, అమీర్, డివి జన్ కమిటీ మరియు టీడీపీ నగర నాయకులు మహిళలు పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్నీ కష్టాలేనని, పేదలు బతికే పరిస్థితి లేదని తెదేపా చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో 50వ డివిజన్ పాలెంపల్లెలో ఇన్‌ఛార్జి సుబ్బారెడ్డి చంద్రబాబు ఆదేశాల మేరకు బాదుడే బాదుడు కార్యక్రమాని చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పేదలు బతికే పరిస్థితి లేదని సంక్షేమ పథకాలు అందరికీ అందడం లేదన్నారు. నిత్యావసర సరుకులు కరెంటు, గ్యాస్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్తు ఛార్జీలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప నగరంలో కార్పొరేషన్ వైసీపీ ఆధీనంలో ఉన్న డ్రైనేజీ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయన్నారు. వర్షాకాలంలో మురికి నీరు రోడ్లపై ఉండి ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారన్నారు. రోడ్ల విస్తరణ పేరుతో పేద ప్రజల ఇళ్లను కూలుస్తున్నారని వైసీపీ నాయకులు చేసుకున్న వాటి వైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. పేదలు సుఖసంతోషాలతో జీవించాలంటే సీఎంగా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్‌హరి, రవిశంకర్‌రెడ్డి, మాసా పేట శివ, రాంప్రసాద్, జింకా శ్రీనివాసులు, శివకుమార్, వరప్రసాద్, ప్రేంకుమార్, ఖాజాపీర్, మాజీ కార్పొరేటర్ జాకీర్, శ్రీనివాసులు, గంగాధర్, మాకం నరసింహులు, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే సీఎం లక్ష్యం : ఎమ్మెల్యే

**కమలాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేసిన వరికోత యంత్రాన్ని లబ్ధిదారుడు, వైసీపీ నాకుడు సర్పంచుల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డికి ఎమ్మెల్యే అందజేశారు. ముందుగా సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి వరి కోత యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అన్నదాతలకు అన్ని దశల్లో సాయం చేస్తున్నారన్నారు. భూసార పరీక్షలు మొదలుకొని పంట దిగుబులు విక్రయించే వరకు రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం చేస్తోందన్నారు. అందుకే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో రైతులు సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆర్‌బీకేలను ఏర్పాటు చేసి తద్వారా రైతు సంఘాలకు అవసరమైన వ్యవసాయ పనిముట్లుఅందించడం జరుగుతోందన్నారు. రైతులకు వ్యక్తిగతం ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. రైతన్నలకు అంత చేస్తున్న జగనన్నకు రైతులు తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నరసింహారెడ్డి, ఏఓ సరస్వతి, వైసీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్ మునిరెడ్డి, రాజారెడ్డి, కృష్ణారెడ్డి, కొండారెడ్డి, ఇర్ఫాన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా

## డాక్టర్ బాలకొండ్రాయుడు



మైదుకూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :

ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా అని ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి. బాలకొండ్రాయుడు పేర్కొన్నారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా సమావేశంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్బంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలకొండ్రాయుడు మాట్లాడుతూ వైద్య సిబ్బందికి, యంఎల్‌హెచ్‌పిలకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ తల్లి ముర్రు పాలు బిడ్డకు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి శిశువుకు రోగాలు దరిచేరవని తెలిపారు. అనంతరం మండల ఆరోగ్య విస్తరణ అధికారి మాచనూరు రాఘవయ్య మాట్లాడుతూ బిడ్డకు ముర్రు పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదాన్నారు. తల్లి పాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. శిశువుకు తల్లి పాలు తప్ప తేనె, పంచదార, నీరు, ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అదికారులు మాచనూరు రాఘవయ్య, బి. నాగభూషణం,సిహెచ్‌ఓ వెంకటసుబ్బమ్మ, ఆశా నోడల్ అధికారి బి. కృష్ణప్రియ,సూపర్ వైజర్ సునీల్ కుమార్, వైద్య సిబ్బంది, యంఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు



కడప, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటూరులో జులై 29 నుండి 31 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను స్టెప్ సిఇఓ వల్లూరు బ్రహ్మయ్య, చీప్ కోచ్ అమృత్ రాజ్ అబినందనలు తెలిపారు. సీనియర్ విభాగం నందు లక్ష్మయ్యకు 6వ స్థానం, 21-30 స వత్సరాల ప్రొఫిషినల్ విభాగం యోగా కోచ్ పెంచల ప్రసాద్ ప్రథమ స్థానం ఉత్తమ ప్రతిభ కనపరిచిఇన శ్రీరాముల రెడ్డి, స్వప్న, లయ, జ్యోతి, నిరంజన్, క్రిష్ణను కలెక్టరేట్ స్టెప్ ఆఫిలలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టెప్ మేనెజర్ సుబ్బరాయుడు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# జిల్లా స్థాయి పరుగు పందెములు విజయవంతం



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 4

ప్రభాతవార్త :

భాషా అథ్లెటిక్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం టివిఆర్ ఉన్నత పాఠశాల, ప్రొద్దుటూరులో 14,16,18, 20 సంవత్సరములలోపు, బాలురు, బాలికలకు జిల్లా స్థాయి దూరపు పరుగు పందెములు విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా వ్యాప్తంగా 100 మంది క్రీడాకారులు పాల్గొ న్నారు. అథ్లెటిక్స్ శిక్షకులు అనిల్ పోటీలను ప్రారంభించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందచేశారు. బాలురకు నిర్వహించిన పరుగు పందెములలో విజేతలు:- 14 సంల లోపు బాలుర 1500మీ. పరుగు:- కార్తీక్, శివ జయంత్, సాయి పుష్ప, నందకిషోర్. 16 సంల లోపు బాలుర 2000మీ. పరుగు:- హరి శేఖర్, వెంకట లోకే ష్, శ్రీ వర్ధన్, యేసు వరప్రసాద్. 18 సంల లోపు బాలుర 1500మీ. పరుగు:- మహమ్మద్ రసూల్, పోలయ్య, వర్ధన్, హర్షవర్ధన్. 18 సంలలోపు బాలుర 3000మీ. పరుగు:- అరవింద్, పవన్ కళ్యాణ్, మహమ్మద్ రసూల్, పోలయ్య. 20సంల లోపు బాలుర 1500మీ. పరుగు:- సింధూర్, పెంచల నరసింహులు, మనోహర్ రెడ్డి. 20 సంల లోపు బాలుర 5000మీ. పరుగు:- సునీల్, భవానీ ఋషికేష్, వెంకటసుబ్బయ్య, వెంకటదీప్.ఈకార్యక్రమం నిర్వహించేందుకు సహ కరించిన అనిల్, రాజు, రమణ, విజయ్, సురేష్‌లకు బాషా కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన వారు ఆగస్టు నెలలో జరిగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయబడ్డారని భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ బాషా తెలిపారు.

# గాంధీపార్కు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం

## మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 4

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని గాంధీ పార్క్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి వచ్చే జనవరి కల్లా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు ముని రెడ్డి వెల్లడించారు గురువారం ఉదయం ఆయన గాంధీ పార్క్ ను సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా పార్కు అభివృద్ధిపై స్వయంగా వాకర్స్ ను కలిసి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయం మేరకే పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సుమారు రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. అందుకు అనుగుణంగా పనులు వేగవంతం చేసి త్వరితగతిన పార్కు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బంగారురెడ్డి వెంట మున్సిపల్ కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, వంశీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసుల రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో 8న ఛలో ఢిల్లీ

## ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంతిమ లక్ష్యంగా ధర్నా



ప్రొద్దుటూరు, ఆగస్టు 4

ప్రభాతవార్త :

రాబోవు వర్షాకాల పార్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 8న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు ఏపీ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య మాదిగ పిలుపునిచ్చారు గురువారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణలో ఆయన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ మాదిగల అంతిమ లక్ష్యంగా ఆగస్టు 8న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి 9న వర్షాకాల పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్మంతర్ దగ్గర ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ఏపీ ఎమ్మార్పిఎస్ ఇన్చార్జ్ వెంకటనారాయణ జిల్లా మహిళా నాయకురాలు చెన్నమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దేవేంద్రరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



పెండ్లిమర్రి, ఆగస్టు 4,

ప్రభాతవార్త:

జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు గుర్రంపాటి వెంకట దేవేంద్రరెడ్డి ఎన్టీఆర్ కుమార్తె మృతిపై శవరాజకీయాలు చేయడం తగదని మండల టీడీపీ అధ్యక్షులు గంగిరెడ్డి మండిపడ్డారు. ఎన్టీఆర్ చిన్నకుమార్తె ఉమామహేశ్వరి మృతిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పెండ్లిమర్రి పోలీసు స్టేషన్‌లో వినతిపత్రం ఇచ్చి దేవేంద్రరెడ్డిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చంద్ర ఓబుల్‌రెడ్డి, మండల తెలుగు యువత రామగంగిరెడ్డి, పొలతల మాజీ చైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, అన్నమయ్య, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరి మరణంపై వైసిపి దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

## తప్పుడు సంకేతాలు ఇస్తున్న దేవేందర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు డిమాండ్



ప్రొద్దుటూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ కుమార్తె ఉమామహేశ్వరి మరణాన్ని సైతం వైసీపీకి చెందిన సమాచార శాఖ డిజిటల్ డైరెక్టర్,అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారాలు చేస్తూ శవ రాజకీయాలకు దిగడం సిగ్గుచేటని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబూతుల నాగరాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర తెలుగు యువత పిలుపుమేరకు గురువారం వైసీపీ సోషల్ మీడియా లో దేవేందర్ రెడ్డి చేస్తున్న విష ప్రచారాలపై స్థానిక మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆయన ఫిర్యాదు చేశారు. రాజంపేట పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, కన్నయ్య, సాయిరాం తదితరులు హాజరయ్యారు.

# పోలీసుల అదుపులో మట్కా బీటర్లు

దువ్వూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో ముగ్గురు మట్కా చీటీలు రాస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1420 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు. అలాగే పెద్దజొన్నవరం గ్రామంలో వెంకటసుబ్బారెడ్డి అనే వ్యక్తి గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తుండగా అతన్ని అరెస్టు చేసి 45 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి త్వరలో మైదుకూరు కోర్టులో హాజరుపరుస్తున్నామన్నారు.

# ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కూపన్లు అందరికి అందించాలి

జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో నిరుపేదలకు ఒక్కొక్కరికి 5 కేజీల చొప్పున ఆగస్టు మరియు సెప్టెంబరు మాసాలకు సంబంధించిన కూపన్లు అందించారు. అయితే జమ్మలమడుగు నియోజకవర్గంలో చాలా మందికి కూపన్లు అందలేదనీ తక్షణమే కార్డుదారులందరికీ కూపన్లు అందించాలని జమ్మలమడుగు తహసీల్దారు రవీంద్రారెడ్డికి బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ రేషన్ డీలర్లు కేవలం మూడు నుంచి ఐదు రోజులు మాత్రమే రేషన్ ఇస్తున్నారనీ అందులో కూడా కందిబేడలు మరియు పంచదార ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యంగా బియ్యం పంపిణీలో ఆటోలు సక్రమంగా రాక వికలాంగులు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నారని కొంత మంది డీలర్లు రేషన్ బియ్యాన్ని అడ్డదారిలో అమ్ముకుంటున్నారని వెంటనే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుందవరం పుష్పరాజు, నాగస్వరం యువరాజ్, కె.సుబ్బరాయుడు, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మెరుగు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరంలో ఉన్న వారసత్వ కట్టడాలను రక్షించుకుందాం..



కడప వైద్య విభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆజాదికా అమృత్ ఆగస్టు 1వ తేదీ నుంచి 15 రోజుల వరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా జాతీయ జెండా పండగను ఎంతో ఘనంగా నిర్వహించుకుం టున్న ఈ సమయంలో కడప నగరంలో ఉన్న ప్రముఖ వారసత్వ కట్టడాలను రక్షించుకోవడం మన బాధ్యత అని నాయకులు అధికారులు గుర్తించుకోవాలని పర్యాటక అభిమానులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రముఖ సేవా సంస్థ జేజే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ, పర్యాటక అభిమానులు కడప దిశా పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న ఎంతో చరిత్ర గల మినార్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభిమానులు రాయల్ కరీముల్లా, సేవా సమితి నాయకుడు అబ్దుల్ కరీముల్లా, అమీర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# దళవాయిపల్లెలో తల్లిపాల వారోత్సవాలు



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

పుల్లంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం దళవాయిపల్లె అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను ఆశాఖ మండల సూపర్‌వైజర్ మణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు, బాలింతలకు, గర్భవతులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం గురించి వివరించారు. ముర్రుపాలు తాగడం వల్ల బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండడమేగాకుండా తల్లి కూడ ఆరోగ్యవంతురాలుగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. వత్తలూరు, కె.అగ్రహారం అంగన్వాడి సెంటర్లలో కూడ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఈశ్వరమ్మ, పంచాయతి సెక్రటరి చంద్రకళ, అంగన్వాడి కార్యకర్త లక్ష్మీదేవి, ఆశా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సాల్ట్ ఎంతో ఉపయోగకరం



కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 4,

ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు తరగతి గదిలో అందించే బోధనలో ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు అందించేందుకే సాల్ట్ ప్రోగ్రాంను వరల్డ్ బ్యాంక్ ఎస్‌సీఈఆర్టీ సంయుక్త ఆధ్వర్యంలో క్లాస్ రూం అబ్జర్వేషన్‌పై ప్రత్యేక శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రాంతీయ సంచాలకులు జోన్-4 ఎంవీ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి చెప్పలి దేవరాజు, సమగ్ర శిక్ష పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు సూచించారు. గురువారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ నందు సాల్ట్ 9 రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాల్ట్ ప్రోగ్రాం ఉపాధ్యాయులకు బోధనా అభ్యసన ప్రక్రియలో ప్రోత్సహించడానికి తీసుకొచ్చిన ఒక ముఖ్యమైన శిక్షణ కార్యక్రమంగా పేర్కొన్నారు. శిక్షణ అనంతరం శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాఠశాల పర్యవేక్షణ సమయంలో తరగతి గదిని పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు అవసరమైన సహాయ సహకారాలు సూచనలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఏఎంఓ రామాంజనేయులురెడ్డి, ఏఎల్‌ఎస్ దశరథ రామిరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రీసోర్స్ పర్సన్లు (సీఆర్‌పీలు) పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్‌పై చర్యలు చేపట్టాలి



జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

కడప జిల్లా పెద్దముడియం మండలం, గుండ్లకుంట గ్రామం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న గంగోత్రిని ప్రిన్సిపల్ సుభద్ర ఇంటి పనులు చేయిస్తోందని, ఇబ్బందులకు గురి చేస్తోందని విద్యార్థిని, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్‌ను బాలిక తల్లిదండ్రులు ప్రశ్నించగా మేము చెప్పినట్లు చేయాల్సిందే.. లేకపోతే స్కూల్లో మీ పాప ఎలా చదువుతుందో చూస్తామని బెదిరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ అధికారికి వినతిపత్రం ఇచ్చి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా చేపట్టారు.

# ఎన్టీఆర్ కుమార్తె మరణంపై వైసీపీ శవరాజకీయాలు చేయడం తగదు..



జమ్మలమడుగు, ఆగస్టు 4,

ప్రభాతవార్త:

ఎన్టీఆర్ కుమార్తె ఉమామహేశ్వరి మరణంపై శవరాజకీయాలు చేస్తున్న వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు గుర్రంపాటి వెంకట దేవేందర్‌రెడ్డిపై మరియు వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి నవీన్ రాయల్ మరియు తెలుగు యువత నాయకులు ఐఎల్ చిన్న మరియు రాంభూపాల్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వరనయంలో స్థానిక జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని నందమూరి కుటుంబం అంటే మచ్చలేని కుటుంబమని అలాంటి కుటుంబంలో ఉమామహేశ్వరి చనిపోతే ఆమె మరణాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, వైసీపీ ఎంపీలు చంద్రబాబుపై, నారా లోకేష్‌పై బురదజల్లే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని వారు తెలిపారు. ఇప్పటికైనా బురద రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయల్, తెలుగు యువత నాయకులు ఐఎల్ చిన్న, ఐటీడీపీ జింకల బాషా, గణేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపేంద్ర, సుభాన్ పాల్గొన్నారు.

# టైరు పగిలి కారు బోల్తా

## - నలుగురికి తీవ్ర గాయాలు



రామాపురం, ఆగస్టు 4ప్రభాతవార్త:

కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ కొ ండవాండ్లపల్లి సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు టైరు పగిలి కారు బోల్తా పడి ఈ సంఘటనలో హైదరబాద్ ఓల్డ్ సిటి ఎమ్మెల్యే రియాజుల్ హసన్ సోదరుడు సల్మా రాజా, షారియా వల్లర్ఘూన్, హైదర్, మహమ్మద్‌లకు తీవ్ర గాయాలైనట్లు రామాపురం పోలీసులు తెలిపారు. పోలీసు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓల్డ్ సిటీ ఎమ్మెల్యే రియా జుల్ హాసన్ ఆపందే సోదరుడు పున్నే హైదర్, సల్మారాజా, షరీయా వల్లర్ఘూన్, హైదర్, మహమ్మద్ కుటుంబ సభ్యులందరు ఇనోవాలో హైదరాబాద్ నుంచి చిత్తూరుకు వెళ్తుండగా మార్గమధ్యకు రాగానే రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ కొండవాండ్ల పల్లి సమీపంలోనికి రాగానే కారు టైరు పగిలి అదుపు తప్పి బోల్తా పడింది. సమయానికి రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఇంటి వద్ద నుండి తన కారులో రాయచోటికి వెళ్తుండగా సంఘటన స్థలాన్ని చూసి కారు ఆపి కారులో ఉన్న వారిని బయటికి తీశారు. రామాపురం పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే శ్రీకాంత్‌రెడ్డి 108 వాహనానికి ఫోన్ చేసి గాయపడిన వారికి చికిత్స చేయించి అనంతరం ప్రథమ చికిత్స కోసం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొత్త పింఛన్లు పంపిణీ



కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న ఉప సర్పంచ్ మావిళ్లపల్లి శివయ్య

రామాపురం, ఆగస్టు

4ప్రభాతవార్త:

మండలంలోని కసిరెడ్డిగారి పల్లె గ్రామంలో 10 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లను ఆ గ్రామ నాయకులు శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ రేఖాం నారాయణ గ్రామ ఉప సర్పంచ్ మావిళ్ళ పల్లి శివయ్య గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షమ పథకాలు అ ందించడం చరిత్రలోనే నిలిచిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి లబ్దిదారునికి ప్రతి కుటుంబానికి తోడుగా నీడగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదే బాటలో రాయచోటి నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అనునిత్యం ప్రజాసేవలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగమణి, వీఆర్వో వెంకటసుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని అభివృద్ధి చేస్తాం..



కడప కార్పొరేషన్, ఆగస్టు 4,

ప్రభాతవార్త:

సీఎం వై.ఎస్. జగన్‌మోహన రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని కడప నగపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి కొనియాడారు. అలాగే కడప నగరం అభివృద్ధి కోసం మంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు పాటుపడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురం నియోజకవర్గం ప్రజలకు అందు బాటులో ఉండి వారి సమస్యల కోసం పాటుపడుతున్నారన్నారు. దేవుని కడపలో వైసీపీ యువ నాయకులు సాయి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. రోడ్డుషో నిర్వహించి క్రేన్‌తో గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో యువ నాయకులు గని, నవనీత్, మహేష్, వంశీ, మారుతీ, జ్యోతి పాల్గొన్నారు.

# 1వ వార్డుకు 24 కొత్త పింఛన్లు మంజూరు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 4

ప్రభాతవార్త :

1వ వార్డు బొల్లవరం సచివాలయం పరిధిలో మొత్తం 24 కొత్త పించన్లు మంజురయ్యాయి. వార్డు సచివాలయంలో ఈ కొత్త పించన్లు శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాదరెడ్డి ఆశీస్సులతో పోరెడ్డి నరసింహా రెడ్డి సహకారంతో, గోనా ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పించను దారులకు మంజూరు పత్రము, పింఛను కార్డ్, పింఛను డబ్బులు, పింఛను బుక్ అందించారు. 1వ వార్డు సచివాలయంలో పింఛను పంపిణీ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పందిటి సరోజ, గోనా ప్రభాకర్ రెడ్డి, అడ్మిన్ శేఖర్ రెడ్డి, వెల్ఫేర్ రాజా రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పించనుదార్లు పాల్గొని విజయవతం చేశారు. గోనా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పించన్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ధన్యాదములు తెలియజేశారు.

# ఆర్డీవో ప్రత్యేక స్పందన కార్యక్రమం హర్షణీయం: బిజెపి



పోరుమామిళ్ళ రూరల్,

ఆగస్టు 4ప్రభాతవార్త:

ప్రజా సమస్యలు శ్రీఘ్రగతిన పరిష్కారం చేయవలెననే ఉద్దేశ్యంతో బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణ ప్రత్యేక స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా హర్షణీయమని కిసాన్‌మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధి వ్యాప్తంగా భూ తగాదాలు, స్థలం వివాదాల బాధితులు వేల సంఖ్యలో ఉన్నారన్నారు. భూ కబ్జాదారులపై ఇప్పటికే ఉక్కు పాదం మోపిన ఆర్డీవో రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలందరి చేత మన్ననలు పొందుతున్నారన్నారు. ఆర్డీవో దృష్టికి సమస్య వచ్చిందంటే వెంటనే స్పందించి పరిష్కారం కోసం దిగువ స్థాయి సిబ్బందిని ఆదేశిస్తున్నారన్నారు. కానీ దిగువ స్థాయి సిబ్బంది మాత్రం చాలా నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు పల్లంశెట్టి పందరి, మండల ప్రధాన కార్యదర్శి జయరాం, కష్యం, గురయ్య, మండల కార్యదర్శి చెన్నకేశవులు, బిజెపి మైనార్టీ నాయకుడు సుభాన్‌లు పాల్గొన్నారు.

# జఠిలమవుతున్న తాగునీటి సమస్య

## పట్టించుకోని అధికారులు



నిరుపయోగంగా తాగునీటి బోరు మోటారు

చింతకొమ్మదిన్నె అగస్టు, 4

ప్రభాతవార్త

ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా యుద్ధ ప్రతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా స్తాయి అధికారుల నుండి గ్రామ స్తాయి అధికారులను ప్రతినెలా జరిగే జిల్లా స్తాయి సమావేశాల్లో సంబంధిత అధికారులను పదే పదే అదేశించడం జరుగుతుంది. అ కాలనీ మారుమూల గ్రామం కాదు గ్రామ పంచాయితీ కాదు కడప పట్టన పరదిలోని నగర పాలక పరిదిలో ఉన్నది. అయినా గత కోంతకాలంగా అకాలనీలో తాగునీటి సమస్య విలయ తాండవం చేస్తుంది. అయినప్పటికీ అధికారులు కాని ప్రజాప్రతినిదులు కాని పట్టించుకోని పాపాన పోలేదు. దీంతో అకాలనీ వాసులు తాగునీటి సమ్యస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేతన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. వివాల్లోకెలితే కడప నగరం 16 వ డివిజన్ లోని మేరీనగర్‌లో గత కోంతకాలంగా తాగునీటి సమస్యతో అకాలనీ వసులు సతమతమౌతున్నారు. అనేకమార్లు సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని అ కాలనీ వాసులు చబుతున్నారు. తాగునీటి విషయమై గట్టిగా ప్రశ్నిస్తే బోరుబావిలో నీళ్లలేవు, పైపులు తక్కువగా ఉన్నాయి అంటూ సమాదానాన్ని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఇంతవరకు కనీసం తాగునీటి సమస్యను తీర్చుదామని బాద్యత ఎ అధికారికీ లేదు. గతంలో మామిళ్లపల్లి సమీపం లోని పెద్దముసల్‌రెడ్డిపల్లె దగ్గర నుండి మేరీనగర్‌కు పెద్ద పైపులైన్ ఎర్పాటు చేసి అక్కడనుండి తాగునీరు వస్తూ ఉండేది.అ నీళ్లను కూడా వదడంలేదు. రోజుకు ఒక గంట సేపు అయినా తాగునీరు వదులుతే ఎలాంటి సమస్య ఉండదు. మేరీనగర్‌లో తాగనీటి బోరు ఉన్నప్పటినీ పూర్తి స్తాయిలో తాగునీరు అందడంలేదు. ఇప్పటికైనా నగరపాలకు అధికారులు మేరీనగర్‌ను పరిశీలించి తాగునీటి సమస్యను తీర్చవలసిందిగా కాలనీ వాసులు కోరుతున్నారు.

### తాగునీటి సమస్యను పరిష్కరించాలి



మా కాలనీలో త్వరితగతిన తాగునీటి సమస్యను పరిష్కరించాలి. కాలనీలో బోరుబావి ఉన్నప్పటికీ ఎలాంటి ప్రవేజనంలేదు.తాగునీటిని కోని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎర్పడింది. నగరపాలక అధికారులు అ బోరును ఒక్క సారి అయినా పరిసీలిస్తే పరిస్ధితి అర్దమౌతుంది. గత కోంతకాలంగా తాగునీటితో అవస్తలు పడుతూనే ఉన్నాము. కాని తాగునీటిపై శాశ్వత పరిష్కారం దొరకడంలేదు. కోత్తగా వచ్చిన కమీషనరు అయినా చర్యలు తీసుకో కాలనీకి తాగునీరు వచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలి. - జాన్ మేరీనగర్

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఆదుకోండి



కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 4,

ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాయలసీమ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ) ఆధ్వర్యంలో గురువారం నగరంలోని చెమ్ముమియాపేటలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంత వరకు అందలేదు. అదే విధంగా పాఠశాలలు ప్రారంభమై దాదాపు నెల కావస్తున్నా కూడా ఇప్పటి వరకు యూనిఫాం అందలేదన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు ఇప్పటి వరకు నోటు పుస్తకాలు, పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, బెడ్‌షీట్లు ఇంత వరకు ఇవ్వలేదని ఇవన్నీ ఇలా ఉండగా హాస్టళ్లలో భోజనం చేసేందుకు కొన్ని హాస్టళ్లలో వంట మనుషులు కూడా లేకపోవడం చాలా దారుణమన్నారు. మోడల్ స్కూలు సంబంధించిన 2 సంవత్సరాల నుంచి మెయింటెనెన్స్‌కు ఒక్క రూపాయి కూడా ఫండ్స్ విడుదల చేయకపోవడం, బాలికలకు హాస్టల్‌లో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:

కడప జిల్లా వేంపల్లె మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం సొంత భవనం నిర్మించిన పాత భవనంలోనే తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘ నాయకులు పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జయవర్ధన్ డిమాండ్ చేశారు. నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో వేంపల్లెలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను నాడు-నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అత్యంత ఆధునికమైన వసతులను కల్పించి భవనాన్ని పూర్తి చేశారని తెలిపారు. భవనంలోకి మార్చకుండా పాడుపడిన భవనంలోనే తరగతులు నిర్వహించడం బాధాకరమన్నారు. జగనన్న గోరుముద్ద విద్యార్థులకు పంపిణీ చేయకుండా వాటిని అలాగే ఉంచడం కారణంగా అవి చెడిపోయాయన్నారు. విధుల పట్ల ఇంతటి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ప్రధానోపాధ్యాయున్ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్జేడీ స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణను సస్పెండ్ చేసి విద్యార్థులను సొంత భవనంలోకి మార్చాలని కోరారు. లేని పక్షంలో కడప కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని తెలిపారు.

# రాష్ట్ర లోకాయుక్త మాజీ న్యాయవాదికి స్వాగతం పలికిన అధికారులు



పెద్దతిప్ప సముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త :

రాష్ట్ర లోకాయుక్త ఉమ్మడి మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.లక్ష్మణ్ రెడ్డి అన్నమయ్య జిల్లా తంబాలపల్లి నియోజకవర్గంలోని పిటిఎం మండలానికి చెందిన టి.సదుం. గ్రామ పంచాయతీకిలో గల చెన్న రాయని పల్లెకు విచ్చేశారు. తన సొంత గ్రామమైన చెన్న రాయని పల్లి గ్రామంలో తమ సమీప బంధువుల ఓ శుభకార్యానికి విచ్చేసి నట్లు .అధికార వర్గాలు తెలిపాయి. హైదరాబాదు నుంచి విమానం ద్వారా బెంగళూరుకు ప్రయాణించి గురువారం సాయంత్రం సొంత గ్రామమైన చెన్న రాయని పల్లెకు చేరిన న్యాయమూర్తి లక్ష్మణ్ రెడ్డి కర్నాటక పోలీసులు అధికారులు పాటు ప్రభుత్వ అధికారులు. చేలూరు సీఐ. పిటిఎంఎస్ ఐ మధు రామచంద్రుడు. ఇన్చార్జ్ తాసిల్దార్ విద్యాసాగర్. ప్రజా ప్రతినిధులు.మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

# అక్రమిత ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొలని ఆర్డీవోకు వినతి: సిపిఐ



పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 4ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలోని ఆక్రమణకు గురైన వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని, కబ్జా కోరల్లో చిక్కుకున్న వాగులు, వంకలు, చెరువులు, కుంటలను కాపాడాలని కోరుతూ సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పోరుమామిళ్ళ మండల పట్టణ కార్యదర్శులు రవికుమార్, పిడుగు మస్తాన్‌లతో కూడిన బృంధం బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణకు గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ళ మండలంలోని పెద్దచెరువు, మార్కాపురం, నాగులకుంట్ల, రామేశ్వరం, చిన్నాయపల్లి, సిద్దవరం, కృష్ణంపల్లి చెరువులు వందలాది ఎకరాలుగా ఆక్రమణ గురయ్యాయని, అలాగే రంగ సముద్రం పంచాయతీలోని 1188 సర్వే నెంబర్‌లోని 120 ఎకరాల కొండ పోరంబోకు భూమి, 1015 నెంబర్‌లోని ప్రభుత్వ భూమి, అగ్రిగోల్డ్ భూములు, పులివీడు పంచాయతీలోని పట్టాల వలన కబ్జాకు గురైన చెక్కర ఫ్యాక్టరీ కోసం కేటాయించిన 130 ఎకరాల, చల్లగిరిగెలలో ఆక్రమణకు పాలైన 100 ఎకరాల జడ్‌హెచ్‌డిసి భూములు, కుంటలను ఆక్రమణల నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎల్ నరసింహా, కేశవ, చెన్నయ్య, బెల్లం బాషా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి

దువ్వూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:



వర్షాకాలంలో పరిశుభ్రత పాటించకపోవడంతో సీజనల్ వ్యాధులు వస్తాయని అందుకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని దువ్వూరు పీహెచ్‌సీ వైద్యులు డా.షమీరా అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా, ఆరోగ్యసిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షమీరా మాట్లాడుతూ కుటుంబ డాక్టర్ ప్రతినిధి ప్రతి సచివాలయాన్ని సందర్శించాలని, దీని వల్ల ప్రతి కుటుంబం డాక్టర్ తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఏ వ్యాధితో బాధపడుతున్నాడో వారిని ఎక్కడికి రెఫర్ చేయాలో చూడాలన్నారు. యుక్త వయసు బాలికలు, బాలింతలు, గర్భిణీలు ఎవరూ కూడా అనేమియా వ్యాధితో ఉండరాదన్నారు. ఈనెల 15న జరిగే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## నేడు వరలక్ష్మీ వ్రతం

దువ్వూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీకోదండ రామస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి నరసింహయ్య తెలిపారు. ఈ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనదలచిన వారు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని వ్రతం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేస్తామన్నారు. మహిళలు పాల్గొనాలని కోరారు.

## అన్ని వసతులు కల్పిస్తాం

పులివెందుల రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :



పులివెందులలోని కదిరి రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఆటో నగర్ ప్రాంతంలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి సూచించారు. పులివెందులలోని పురపాలిక కార్యాలయంలో గురువారం ఆటోనగర్ కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆటో నగర్‌లో కార్మికులకే స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వారు వేరొకరికి బాడుగకు ఇచ్చే ప్రసక్తి ఉండకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

వేంపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త :



పుట్టిన బిడ్డలకు తల్లిపాలే శ్రీరామరక్ష అని హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా బేగం అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం తాటిమాకులపల్లెలో ఏఎన్ఎంలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి పాలు తాపించాలని కోరారు. పోతపాలకు దూరంగా ఉంచాలన్నారు. తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. లింగ వివక్ష చట్టరీత్యా నేరం అని హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా బేగం అన్నారు. ఆశడే సందర్భంగా గురువారం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆడ శిశువు ఆవశ్యకత గురించి వివరించారు.కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరత్నం,సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

– రూ.1.18 కోట్లతో ఆలయ మహామండపం

సంబేపల్లి, ఆగస్టు 4ప్రభాతవార్త:



శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వైఎస్సార్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సంబేపల్లి గ్రామంలో రూ.1.18 కోట్ల నిధులతో చేపట్టే శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయ నూతన మహా మండపం నిర్మాణపు భూమిపూజలో పాల్గొన్నారు. స్థానిక డిసిఎంఎస్ మాజీ ఛైర్మెన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మి, వైఎస్సార్ సిపి నాయకులు గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఎన్. ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఎంపిటిసి భద్రయ్యలతో కలసి మహా మండప నిర్మాణానికి భూమిపూజ నిర్వహింపచేశారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమాలు నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమంలో గురిగింజకుంట సర్పంచ్ రఘునాథరెడ్డి, ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, శెట్టిపల్లె వైసిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు మురళీస్వామి, కమిటీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, సంఘ సేవకు భువనేశ్వర్‌రెడ్డి, దేవదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ, డిఈ గంగయ్య, ఈవో కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయ సీఐగా బాధ్యతలు చేపట్టిన గోవిందురెడ్డి

పులివెందుల రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :



వేంపల్లె మండలంలోని ఇడుపులపాయలో పోలీసు సర్కిల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఇడుపులపాయ సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా గోవిందురెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ట్రాన్స్‌కోలో సీఐగా పనిచేస్తున్న ఈయనను ఇడుపులపాయ సీఐగా నియమించారు. సర్కిల్ పరిధిలోకి ఇడుపులపాయ, చక్రాయపేట, వేముల మండలాలు వస్తాయి.

## కొత్తపేటలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, ఆగస్టు 4ప్రభాతవార్త:

రాయచోటి పట్టణంలో గురువారం గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యుడు జి. శ్రీకాంత్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పట్టణంలో అటు నివాస, వ్యాపారాల ప్రాంతంగా విరాజిల్లుతున్న కొత్తపేటను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రహదారుల విస్తరణతో కొత్తపేట రూపురేఖలు మారుస్తామన్నారు. ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణాలు, సిమెంట్ రోడ్ల మరమ్మతులు చేపడతామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్‌బాషా, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, పల్లా రమేష్, బిసి నాయకుడు పల్లపు రమేష్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జయన్న నాయక్, సాధిక్ అలీ, అల్తాఫ్, మహేశ్వర రెడ్డి, అన్నాసలీం, గువ్వల బుజ్జిబాబు, గంగిరెడ్డి, నాగేంద్ర, వైఎస్సార్ ఖదీర్, కొత్తపల్లె ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు జూదరులు అరెస్ట్

అట్లూరు, ఆగష్టు 04 ప్రభాతవార్త :



మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్ అయ్యప్ప స్వామి గుడి వెనుక వైపున జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను ఎస్ఐ నాగ చిరంజీవి, సిబ్బంది దాడి చేసి వారి వద్ద ఉన్న 6820 రూపాయలు నగదుతో పాటు పేక ముక్కలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అలాగే అక్రమంగా మద్యం తరలిస్తున్న వేమలూరు గ్రామానికి చెందిన రమణయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 18 క్వార్టర్ల మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

## 9వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త :



బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టభద్దత, వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఆమోదించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చేపడుతున్న దీక్ష గురువారంకు 9వ రోజు చేరింది. ఈ దీక్షలకు టిడిపి మండల కన్వీనర్ ఆనందరెడ్డి, మాజీ జడ్పిటిసి ఈశ్వరప్ప, కట్ట సురేంద్రనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి శివానంద, కార్యనిర్వాహక కార్యదర్శి మస్తాన్‌లు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చట్టబద్దత కల్పించకుంటే తీవ్ర పరిణామం చూడాల్సి వస్తుందని తేల్చిచెప్పారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లెల రవి, గంగులమ్మ, పిటిఎం చంద్ర, కాట్నగల్లు సోమశేఖర్, పులికల్లు రామచంద్ర, మెట్టపల్లె నరసింహులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా పట్టాభిషేక మహోత్సవం

వైభవంగా స్నపన తిరుమంజన కార్యక్రమం

కన్నుల పండుగగా ఊంజల్ సేవ

వాల్మీకిపురం,ఆగస్టు 4:ప్రభాతవార్త



శ్రీ పట్టాభి రాముని పట్టాభిషేక మహోత్సవం కన్నుల పండుగగా సాగింది.గురువారం రాత్రి శ్రీసీతా రామలక్ష్మణులు స్వామి వారిని గరుడ వాహనంపై నగరోత్సవం నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టాభిషేక మహోత్సవాలలో భాగంగా ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ పూజ కార్యక్రమాలు మొదలయ్యాయి. యాగశాల వైదిక,స్నపన తిరుమంజన కార్యక్రమాలు సాగాయి.సాయంత్రం ఊంజల్ మండపం నందు ఊంజల్‌సేవ పట్టాభిషేకం జరిగింది.అనంతరం రాత్రి పట్టణ పురవీధులలో స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగించారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి.ఈ కార్యక్రమంలో టిటిడి స్పెషల్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ,సూపరిండెంట్ మునిచెంగళరాయుడు,ఏఈఓ మూర్తి,స్థానిక ఆలయధికారి కృష్ణమూర్తి,సీనియర్ అసిస్టెంట్ దిషిత్ కుమార్,ఆలయ అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజీ మార్గంతో సురక్షితం

వాల్మీకిపురం,ఆగష్టు 4 :ప్రభాతవార్త



పలు కేసులకు సంభందించిన కక్ష్యదారులు రాజీ మార్గంతో సురక్షితంకు నాంది అని వాల్మీకిపురం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆజీదీకా అమృత మహోత్సవంలో భాగంగా 'హర్ ఘర్ తిరంగు' కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.దీంతో ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జాతీయ జెండాను ఎగురవేయాలని తెలిపారు.అదే విధంగా ఈ నెల స్థానిక కోర్టు ఆవరణంలో జరిగే జాతీయ లోకాదలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బాంకు లావాదేవీలు,భూ తగాదాలు,పలు కోర్టు కేసులను రాజీ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## శవరాజకీయాలు చేయడం వైసీపికి అలవాటే

టిడిపి మండల అద్యక్ష్యుడు వెంకటరమణ

పెద్దమండ్యం ఆగస్టు 4 ప్రభాతవార్త



స్వర్గీయనందమూరి తారకరామారావ్ మాజీముఖ్యమంత్రి ముద్దులకుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి మరణంపై నీతిలేకుండా శవరాజకీయం చేయడం వైసిపిదిగుజారుడు తననానికి నిదర్శనమని టిడిపి మండలఅద్యక్ష్యుడు వెంకట రమణఅన్నారు.గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ లేనిసర్వేనంబర్లు సృష్టించి తద్వారా ఉమామహేశ్వరితో నారాలోకేష్ గొడవపడి దూషించడంతో ఆత్మహత్యచేసున్నారని కట్టుకథలు చెప్పి నీచరాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని వమర్శించారు.కోడికత్తి, బాబాయ్‌హత్య డ్రామాలుదేశంలో అందరికీ తెలుసనిఅన్నారు. పాలనచేతకాక 3సంవత్సరాలకే ప్రజలువిసుగుచెంది గడపగడపకూ కార్యక్రమంలో తిరుగుతున్న వైసీపి ఎమ్మెలను, మంత్రులనునిలదీ యడంను జీర్ణించుకోలేక ప్రక్కదారి పట్టించడం కోసమే ఇలాంటి తప్పుడుప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి నీచరాజకీయాలు మానుకుంటే మీభవిషత్తుకుమంచిదని లేకుంటే ప్రజలే బుద్ధి చెపుతారన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలి

ములకల చెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని స్థానిక జడ్పీ హైస్కూలు హెచ్ఎం కృష్ణారెడ్డి అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్థానిక జడ్పీ హైస్కూల్‌లో స్థానికంగా గుర్తించబడిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాన్ని గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 15 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని దేశభక్తి పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం పెద్దపాళ్యం చెందిన దివంగత షేక్ గాంధీ ఇమామ్ సాహెబ్ 7వ కుమారుడు షేక్ మగ్బుల్ సాహెబ్ మరియు వారి మనవడైన షేక్ సులేమాన్‌ను సత్కరించారు. ప్రతి ఒక్కరూ దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్ర, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త :



పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటిదని పిహెచ్‌సి డాక్టర్ పురుషోత్తంనాయక్ తెలిపారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్ల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు తాపించడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డ క్షేమంగా ఉంటారని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహమ్మద్, లక్ష్మిపతి, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, సూపవర్‌వైజర్ సుధాకర్, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి తరలివెళ్లిన మండల వాసులు

ములకల చెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త:



కర్ణాటక రాష్ట్రంలో హోస్‌కోటలో గత 4 రోజుల నుంచి యంగ్ ఇండియా సేవా సమితి ఆధ్వర్యంలో ఎంవీజే ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి పీటీఎం మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు తరలివెళ్లారు. సేవా సమితి సభ్యులు రవాణా భోజన వసతి ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, థైరాయిడ్, కీళ్ల సమస్యలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలపై చికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఈనెల 14వ తేదీ వరకు నిర్వహిస్తామని అవసరమైన వారు ఎంగ్ ఇండియా సేవా సమితి సభ్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రమోద్, అడ్మిన్ టీం సభ్యులు వెంకట రామిరెడ్డి, చంద్రు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

– ఎంఎస్పీ ఇన్‌చార్జి దుమ్ము చిన్నా

తంబళ్లపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :



బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని చెప్పి, మాట తప్పిన బీజేపీ చిత్తశుద్ధి ఉంటే వెంటనే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని తంబళ్లపల్లె ఎంఎస్పీ ఇన్‌చార్జి దుమ్ము చిన్నా డిమాండ్ చేశారు. గురువారం తంబళ్లపల్లెలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తరతరాలుగా అణగారిన మాదిగ సోదరులకు ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం వహిస్తే బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టేంతవరకు నిరసన దీక్షకు విరామం లేదని, అవసరమైతే నిరాహార దీక్షలకైనా సిద్ధపడుతామని అల్టిమేటమ్ జారీ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కర్, ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిలు వెంకటేష్,వేటా మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్ప, జగదీష్, శ్రీనివాస్, నాగమల్లయ్య, కదిరప్ప, మారప్ప,అంజనప్ప,అంజి, కిరణ్, శ్రీనాథ్, ప్రవీణ్,భరత్ పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్ అత్యున్నత స్థాయి పెంచడమే లక్ష్యం

– ప్రిన్సిపాల్ హేమంత్‌కుమార్

తంబళ్లపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :



తంబళ్లపల్లి సమీపంలోని మోడల్‌స్కూల్ విద్యాస్థాయితో పాటు క్రీడల్లో సైతం ఉన్నత స్థాయిలో నిలపడానికి కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ హేమంత్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలలో ప్రస్తుతం 382 మంది విద్యార్థులు ఉండగా, గత పదోతరగతి పరీక్షలు 63 శాతం అగ్రస్థాయిగా నిలవగా సప్లిమెంటరీ పరీక్షల్లో 100 శాతం పాస్ అయినట్లు అన్నారు. విద్యార్థులకు విద్యతక్ష పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడానికి 5 మంది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండి కొంత వెనుకబడినట్లు చెప్పారు. విద్యార్థులకు విద్యాబోధనలో మూడు విభాగాలుగా విభజించి వారికి ప్రత్యేక బోధన, శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల బాలికలకు పాఠశాల ఆవరణంలోనే హాస్టల్ సౌకర్యం, సకల సౌకర్యాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో 100 శాతం ఫలితాలు సాధించి అందరికీ ఆదర్శవంతంగా నిలవడానికి ఉపాధ్యాయుల సహకారంతో ముందుకు వెళ్తామని చెప్పారు.

## ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :

ఆజాదీకా అమృత్ మహోత్సవ సందర్భంగా ఇంటింటా జాతీయ జెండాను ఎగురవే యాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తెలి పారు. యువ సంఘర్షణ యాత్రలో భాగంగా గురువారం పట్టణంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందుగా మూడు రోజులు చేపట్టే కార్యక్రమాన్ని ఓ పండగలా చేయాలన్నారు. పదిలక్షల ఇండ్లపైన జాతీయ జెండా ఎగిరేలా బిజెపి కార్యకర్తలు, నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50లక్షల ఇండ్లకు జాతీయ జెండాలను సరఫరా చేయాలన్నారు. జాతీ య జెండా రూపకర్త పింగళి వెంకయ్యను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటూ తన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి, నాయకులు బండి ఆనంద్, భగవాన్, జర్మన్‌రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసిపికి బుద్ధి చెప్పాలి

కురబలకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :



ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకే యువసంఘర్షణ యాత్రను గురువారం మండలంలోని చేనేత నగర్‌లో బిజెపి రాష్ట్ర కోఆపరేటీవ్ సెల్ జాయింట్ కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి అంగళ్ళులో మాట్లాడతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ళు అయినా ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగుచెందారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళలపై దాడులు అరికట్టడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారులను భయపెట్టి భూ ఆక్రమణలు, రైతుల భూములు ఆక్రమిచడం, సొంత ప్రయోజనాలకు వాడుకోవడం, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధాలను పాల్పడుతున్న ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజనమోర్చా రాష్ట్ర కార్యదర్శి కె.రవీంద్ర, మైనార్టీ మోర్చా అధ్యక్షులు పరీద్‌బాబు, నాయకులు సోమశేఖర్, పిల్లాస్వామినాయక్, బండి ఆనంద్, బాబాసాబ్, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, శోభ, షణ్ముగం, కిషోర్, నాగరాజు, ముత్రా మమత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతకు దోహదం : ఎంపిపి

కురబలకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు దోహదపడుతాయని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. గురువారం ఆజాదిక అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కురబలకోట హైస్కూల్‌లో 8, 9వ తరగతి విద్యార్థులకు మండలస్థాయిలో చిత్రలేఖనం, వకృత్వ పోటీలను ఎంఈఓ ద్వారకనాథ్ ఆధ్వర్యంలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహించారు. ఇలాంటి పోటీలలో విద్యార్థులు పాల్గొనడం వల్ల దేశభక్తి పెరుగుతుందని, విద్యార్థుల నైపుణ్యత పెరుగుతుందని ఆయన తెలిపారు. ఎంపిడిఓ డిలీప్‌కుమార్ మాట్లాడుతూ ఇలాంటి పోటీల వల్ల విద్యార్థుల్లో ఆలోచన శక్తి, వాక్చాతుర్యం పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు.

## రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతోంది

– బిజెపి పట్టణ అధ్యక్షులు నిర్మల్‌కుమార్ ఆరోపణ

రాయచోటి, ఆగస్టు 4ప్రభాతవార్త:




రాష్ట్రంలో అవినీతితో కూడిన దురదృష్టకరపాలన కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు నిర్మల్‌కుమార్ ఆరోపించారు. గురువారం రాయచోటి పట్టణంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా యువ సంఘర్షణ యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాలయం నేజాతీ సర్కిల్ తానా మీదుగా రాజంపేట బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎ.వి. సుబ్బారెడ్డి, శివగంగ రెడ్డి, శ్రీనివాసకుమార్ రాజు, ఆనంద్ శ్రీనివాస యాదవ్, జిల్లా ఇన్‌ఛార్జ్ డి. వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శికి ఘన సన్మానం

గుర్రంకొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త



స్థానిక సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి ఇబ్రహీంనకు స్థానిక సర్పంచ్ జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖదీర్‌లు గురువారం ఘనంగా సన్మానించారు. గుర్రంకొండ నుండి మొలకలచెరువుకు బదలీ కావడంతో ఈ సాన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మానం అనంతరం జమీర్‌అలీఖాన్, ఖధీర్, నాయిని శివశంకర్‌లు మాట్లాడుతూ ఇబ్రహీం గుర్రంకొండలో పని చేసినంతకాలం మంచి ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకొన్నారన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజల మన్ననలు పొందారన్నారు. బదిలీతో వెళుతున్న ఇబ్రహీం మాట్లాడుతూ సర్పంచ్ జమీర్‌అలీఖాన్ బాగా అనుభవమున్న వ్యక్తి అని, ఇటువంటి మంచి మనిషి దగ్గర పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుమలత పాల్గొన్నారు.

## చట్టబద్ధత కల్పించాలి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల డిమాండ్

బి.కొత్తకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :



గత పదిరోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం బి.కొత్తకోట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు 9వరోజు రిలే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు నిరాహార దీక్షలు చేపట్టారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరిగినప్పుడే ఎస్సీలలో ఉండే 59 కులాలకు సమాన వాటా దక్కినప్పుడే ఆయన కోరుకున్న కల నిజమవుతుందని, ఆ దిశగా బీజేపీ ప్రభుత్వం గత ఎనిమిదేళ్ల క్రితం మాదిగలకు ఇచ్చిన మాట ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగ ఉపకులాలకు న్యాయం చేస్తానని చెప్పిన మాట ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేసినప్పుడే బీజేపీ మోడీ ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం అవుతుందని, అలా కాకుంటే మాదిగలను ఈ దేశ ప్రజలను మోసం చేసినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో భవాని వెంకటేష్, మండల కో-కన్వీనర్ రమణ, మరవపల్లి లక్ష్మన్న, ఉత్తన్న, నరసింహులు, రామకృష్ణ పాల్గొన్నారు.

## వైకాపా శవరాజకీయాలు మానుకోవాలి

తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు చినబాబు

మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శవ రాజకీయాలను మానుకోవాలని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు తెలిపారు. గురువారం వైకాపా నాయకులు చేసిన ఆరోపణలను నిరసిస్తూ ఆర్టీసి బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, గుర్రంపాటి దేవేంద్ర రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ కుమార్తె ఉమామహేశ్వరీ అనారోగ్యంతో మృతి చెందితే వైకాపా నాయకులు నారాలోకేష్‌పైన తప్పుడు ఆరోపణలు చేయడం భావ్యంకాదన్నారు. ఇలాంటి శవరాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. వీరిపై పోలీస్‌కేసు నమోదుచేయాలంటూ రెండవపట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దొరస్వామినాయుడు, హర్షవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్, నాదేండ్ల అరుణ్‌తేజ్, బాబాజాన్, ప్రణయ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మీ వైఖరి ఏమిటో తెలపండి

తహశీల్దార్ భీమేశ్వర్‌రావు

కురబలకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :



ఓటర్‌కార్డుకు ఆధార్ లింకుపై రాజకీయ పార్టీ నాయకుల వైఖరి తెలపాలని కురబలకోట తహశీల్దార్ భీమేశ్వర్‌రావు అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆధార్‌లింకు చేయడం వల్ల డబుల్ ఓట్లుఉన్న వారిని తొలగించడం, దొంగ ఓట్లు వేసేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. దీనిపై మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. అనుసంధానానికి రాజకీయ పార్టీనాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపిపి దస్తగీర్‌సాబ్, బాబాజాన్, హెచ్‌డిటి నవీన్‌కుమార్, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## కోఆర్డినేటర్‌పై కేసు నమోదు చేయాలి

కురబలకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త:



నందమూరి తారకరామారావు చిన్న కుమార్తె ఉమామహేశ్వరీ వ్యక్తిగత అనారోగ్య కారణాలతో మృతి చెందిదే వైసిపి సోషల్‌మీడియా కోఆర్డినేటర్ దేవేం దర్‌రెడ్డి ఆసత్య ఆరోపణలు చేయడం తగదని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ అన్నారు. గురువారం అంగళ్ళులోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉమామహేశ్వరీ మరణాన్ని రాజకీయంచేసి మాట్లాడడం సమంజసంగా లేదన్నారు. టిడిపి కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసే విధంగా అసత్యాలతో ద్వేషాన్ని రగిల్చి గ్రూపుల మధ్య అశాంతిని రగిలించి శవరాజకీయాలకు పాల్పడం వైసిపి నాయకులకు తగదన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయాలని కోరుతూ తంబళ్లపల్లె నియోజకవర్గ యువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి అయూబ్, మాజీ ఎంపిపి భూమిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలతో కలసి అంగళ్ళులో ముదివేడు ఎస్ఐ సుకుమార్‌కు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా శ్రీపాలేటి గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

ములకల చెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

ములకల చెరువు మండలం, గూడుపల్లె పంచాయ తీ, రెడ్డివాండ్లపల్లెలో శ్రీపాలేటి గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీపాలేటి గంగమ్మ మూల విగ్రహాన్ని ప్రతి ష్టించి గణపతి హోమం, చండీహోమం, పుష్పాలంకరణ, మహా మంగళ హారతి, కార్యక్రమం వైభవంగా నిర్వహిం చారు. అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాత్రి వేళల్లో భజన కార్యక్రమాలు చేపట్టారు.

## ఆలయాల భూముల ఆక్రమణపై చర్యలు తీసుకోండి

చిన్నమండెం, ఆగస్టు 4ప్రభాతవార్త:

మండలంలో ఆక్రమణకు గురైన వివిధ ఆలయాలకు చెందిన భూములపై చర్యలు తీసుకొని వాటిని దేవాదాయ శాఖకు చెందే విధంగా చూడాలని గురువారం అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ విశ్వనాథ్, తహశీల్దార్ శ్రీరాములు నాయక్, ఎస్ఐ రామాంజనేయునికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకిబండ గ్రామంలోని 41/2 సర్వే నెంబర్‌లోని పుష్పగిరి మాన్యానికి చెందిన 40 సెంట్లు, కేశాపురం గ్రామంరెడ్డివారిపల్లిలోని అవుదేవత మాన్యానికి చెందిన 584 సర్వే నెంబర్ లోని 3.99 ఎకరాల భూమి ఆక్రమణకు గురైనదన్నారు. దానిపై చర్యలు తీసుకొని ఆక్రమణ దారుల నుండి స్వాధీనం చేసుకోవాలని కోరారు. అలాగే దూపాదీప నైవేద్యంకు దరఖాస్తు చేసుకోవాలని అర్చకులకు తెలిపారు. ఆలయానికి 25 సంవత్సరాలుపైబడి విగ్రహ ప్రతిష్ట చేసి 2 ఎకరాలకు పైన 5 ఎకరాలకు లోపల భూమి ఉండి 50 వేల రూపాయలకు తక్కువగా ఆదాయం ఉన్న ఆలయాలలో పూజారులు ఈ పథకానికి అర్హులన్నారు. అలాంటి దేవాలయాలకు 5 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లు

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం: ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి



బి.కొత్తకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికి జగనన్న ఇళ్లు ఇస్తామని తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అన్నారు. గురువారం ఆయన బి.కొత్తకోట మండలంలోని గుడుపల్లి, బీరంగి గ్రామపంచాయతీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇళ్లు తిరిగి పథకాల అమలు వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఇళ్లు కావాలని అడగడంతో అప్పటికప్పుడు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతిఒక్కరికీ ఇల్లు వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. అలాగే తాగునీటి కుళాయిలు, మురికినీటి కాలువలు, మరమ్మతులు ఆయన దృష్టికి తెచ్చారు. స్థానిక పంచాయతీ అధికారులతో తక్షణం పరిష్కరించాలని సూచించారు. అలాగే కొందరు రైతులు భూమి ఆన్‌లైన్ కోసం డిజిటల్ కీ పెట్టాలని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో భూమి ఆన్‌లైన్‌కి డిజిటల్ కీ పెట్టాలని ఆర్ఐ బాలాజీని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హామీలు నెరవేర్చడంలో దేశానికే ఆదర్శంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిలుస్తోందన్నారు. రాష్ట్రంలో నూతన శకానికి సీఎం జగన్ నాంది పలికారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మూడేళ్ల పాలన కాలంలోనే 90 శాతానికి పైగా సీఎం జగన్ నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, ఎస్ఐ రామ్మోహన్, ఆర్ఐ బాలాజీ, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొత్తసంగటిపల్లెలో బాదుడే బాదుడు..



పెండ్లిమర్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తసంగటిపల్లె గ్రామంలో గురువారం తెదేపా నాయకులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మండల తెదేపా కమిటీ మండల అధ్యక్షులు గంగిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పేదలను అన్యాయం చేస్తున్నారని, నిత్యావసర వస్తువులు, గ్యాస్, కరెంటు, బస్సు ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఇక వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చంద్రఓబుల్‌రెడ్డి, మండల తెలుగు యువత రామగంగిరెడ్డి, పొలతల మాజీ ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, అన్నమయ్య, వేంపల్లె బయన్న, అయ్యవార్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ ఎంపీగా కొనసాగే అర్హత లేదు

జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా ధ్వజం



కమలాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:

హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన పనికిమాలిన చర్య యావత్తు మహిళలు అందరినీ కించపరిచే విధంగా ఉందని ఆయన ఎంపీగా కొనసాగే అర్హత లేదని తెదేపా జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషా ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన గురువారం కమలాపురం తెదేపా కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలతో అసభ్యకర్తంగా ప్రవర్తి స్తూ న్యూడ్‌గా వీడియో కాల్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం యావత్తు సోషల్ మీడియా పాఠకులందరూ సిగ్గుతో తలదించుకునేలా చేసిందని ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి ఇలా నీచమైన పని ఎలా చేశారన్నారు. సీఎం జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన అప్రోచ్ రోడ్డు

కడప - కమలాపురం రాపోకలు బంద్..



కమలాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:

కమలాపురం పాపాగ్ని నదిపై ఉన్న అప్రోచ్ రోడ్డు పూర్తిగా నీటి ప్రవాహం ఉండడంతో అక్కడక్కడ రోడ్డు కొంత కొట్టుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలను నిలిపి వేశారు. కడప వెళ్లాలంటే ఖాజీపేట, చెన్నూరు మీదుగా ప్రజలు తమ వాహనాల్లో వెళ్లాలని సీఐ రవీంద్రనాథ్‌రెడ్డి, కమలాపురం ఎస్సై కొండారెడ్డి, తహసీల్దారు అమరేశ్వరి ప్రనజలను అప్రమత్తం చేశారు.

## పైపులైను లీకేజీలు - పట్టించుకోని అధికారులు

ఓబులవారిపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఓబులవారిపల్లె రైల్వేస్టేషన్ వద్ద పంచాయతీ కార్యాలయం తదితరపాంతాల్లో మంచినీటి పైపులైను లీకేజీ కావడం వల్ల వర్షపు నీరు, మోటారు నుంచి వచ్చే నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాకాలం, ఆపైన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ మురికి నీరు తాగడం వల్ల వంటకు వినియోగించడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పైపులైనుకు మరమ్మతులు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## పారిశుద్ధ్యం లోపించిన పాఠశాల

బద్వేలు రూరల్, ఆగస్టు 04 ప్రభాతవార్త :

మండల పరిధిలోని నందిపల్లె గ్రామంలో ఉన్నటువంటి ఎంపీపీ పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా మారి చెత్తా చెదారంతో నిండి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తా చెదారంతో నిండి ఉండడం వలన పాఠశాల ప్రాంగణంలోకి విష పురుగులకు ఆవాసంగా మారి పిల్లలకు ఇక్కట్లుగా మారుతుందని, వీటిపై సదరు అధికారులు స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. సుమారు 80 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒక్కరు మాత్రమే హాజరుకావడం, మరొకరు హాజరు పట్టికలో నమోదు చేసి వెళుతుండడం ఎంత వరకు సమంజసం అని, విద్యార్థులకు విద్యాభ్యాసం అందించే విషయంలో ప్రభుత్వ పాఠశాలలు విఫలమైనట్లేనా అన్న సందేహం స్థానికులలో వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి పాఠశాలను అన్ని విధాల అభివృద్ధిపరిచి పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన నాడు-నేడు పథకం ఏమైనట్లు, ఈ పాఠశాల అభివృద్ధి ఎప్పుడు జరుగుతుందో అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేడు-నేడు పనుల ద్వారా త్వరితగతిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని స్థానికులు తెలిపారు.

## డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం

కాశినాయన, ఆగస్టు 4ప్రభాతవార్త:



ఆశా కార్యకర్తల సమావేశం గురువారం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ స్త్రీలకు, చిన్న పిల్లలకు రక్తహీనత రాకుండా వారు తీసుకోవలసిన ఆహారం, ఆకు కూరలు, ఖనిజ లవణాలు, క్రొవ్వు పదార్థాలు కలిగిన ఆహారం తీసుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని ప్రజలను ఆరోగ్య విద్య ద్వారా చైతన్య వంతులను చేయాలని కోరారు. గ్రామాలలో చిన్న, చిన్న జబ్బులకు గ్రామాలలోనే చికిత్స చేస్తారని తెలిపారు. డాక్టర్స్ ఈనెల 15 నుండి ఒక డాక్టర్ తనకిచ్చిన ఏరియాలోని గ్రామాలలో 15 రోజులు సచివాలయం హెడ్ క్వార్టర్స్ నందు సమావేశం జరిపి ఆ గ్రామం ప్రజలకు చిన్న, చిన్న జబ్బులకు చికిత్స చేస్తారన్నారు. ప్రతి ఆశా కార్యకర్త, ఎఎన్ఎంలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



బద్వేలు రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :

స్వర్గీయ యాలపల సుబ్బరాయుడు తండ్రి సుబ్బయ్య బద్వేలు మున్సిపాలిటీలోని బైనపల్లి గ్రామానికి చెందిన వీరి జ్ఞాపకార్థంగా గురువారం ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి 32వ వార్డు అడ్మిన్ సెక్రటరీ ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ మా తాత యాలపల సుబ్బరాయుడు సేవలు మరువలేనివని మా కుటుంబానికి ఆయనలేని లోటు అని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన జ్ఞాపకార్థంగా గురువారం మధ్యాహ్నం బద్వేలు పట్టణంలోని పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అదేవిధంగా తెలుగుగంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమం నందు, షాలోమ్ అనాధ చిన్న పిల్లల ఆశ్రమం నందు, గవర్నమెంట్ హాస్పిటల్లోని పేషెంట్లకు భోజనంతో పాటు స్వీట్లు పండ్లు పంచిపెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా అనేక కారణాలతో ఆసరా కోల్పోయి నిరాశ్రయులయి వసతి గృహాలను ఆశ్రమించిన వృద్ధులకు చిన్నపిల్లలకు సేవలో భాగంగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ యొక్క ఆశ్రమానికి రాబోయే రోజులలో మా వంతు సహాయంగా అనాధవృద్ధులకు తోడుగా ఉంటామని పట్టణంలోని ప్రతిఒక్కరు ధర్మదాతలు ఇలాంటి వారికి చేయూత నందించాలని అండగా నిలవాలని వారు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారి కుమార్తె ఆవుల ఈశ్వరమ్మ పొట్టేళ్ల చెంచమ్మ వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## యురేనియం కర్మాగారంలో ప్రమాదం

ఇరువురికి గాయాలు



పులివెందుల, ఆగస్టు 4, ప్రభాతవార్త :

వేముల మండలంలోని తుమ్మలపల్లె వద్ద ఉన్న యురేనియం పరిశ్రమలో గురువారం మధ్యాహ్నం సమయంలో స్వల్ప ప్రమాదం జరిగింది. ఈ ప్రమా దంలో బీహార్‌కు చెందిన ఉపేంద్రయాదవ్, రవీం దర్ అనే ఇరువురు కూలీలు గాయపడ్డారు. పరిశ్రమ లోని స్టీమ్ పైపులైను వద్ద మెయింటెనెన్స్ పనులు చేస్తుండగా వేడినీరు లీకై ఇద్దరి మీద పడటంతో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాల య్యాయి. గాయపడ్డ బాధితులను చికిత్స నిమిత్తం పులివెందులలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పరిశ్రమ జనరల్ మేనేజరు ఎం.ఎస్. రావును వివరణ కోరగా స్టీమ్ పైపు వద్ద కూలీలు పని చేస్తుండగా ఆ కూలీలు పైపును తగలడంతో నీళ్లు వారి మీద పడ్డాయని, ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలిపారు.

## పంట నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తాం



వీరపునాయునిపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త :

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, అలాగే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కాలువలు పొంగి యన్.పాలగిరి, మొయిళ్లచెరువు, పోచంరెడ్డిపల్లె గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. గురువారం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయాధికారి శ్యామ్‌బాబు, మండలాధ్యక్షుడు రఘునాథరెడ్డితో కలిసి పరిశీలించారు. నీరు పంట పొలాల్లోకి చేరడం వలన సాగులో ఉన్న పత్తి, వేరుసెనగ, పొద్దుతిరుగుడు, సోయాబీన్, మినుము, ఇతర పంటలు నీటిలో మునిగిపోయాయి. నష్టంను అంచనాలు వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు.

## రేషన్ బియ్యం స్వాధీనం: కేసు నమోదు



కడప క్రైం, ఆగస్టు 4, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ జిల్లా ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చింతకొమ్మదిన్నె మండలం ప్రొఫెసర్స్ కాలనీలో గురువారం ఎఫ్‌పి షాప్ నంబర్ 1132032ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, స్థానిక రెవెన్యూ అధికారులు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పై తెలిపిన షాపు నందు రేషన్ బియ్యం 847 బస్తాలు (4235కేజీలు) ఆన్‌లైన్ రిపోర్టు ప్రకారం తక్కువగా ఉన్నందున సదరు డీలర్ యజమానికి బదులుగా రేషన్ స్టోర్ నడుపుతున్న రమణారెడ్డిఎపైఔ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇన్‌స్పెక్టర్ ఎం.దస్తగిరిబాబు, హెచ్‌సీ జి.రామరాజు, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దేవేంద్ర రెడ్డిని అరెస్ట్ చేయాలి



బద్వేలు అర్బన్, ఆగస్టు 04 ప్రభాతవార్త :

సామాజిక మాధ్యమాల వేదికగా మాజీ మంత్రి నారా లోకేష్ పై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న ప్రభుత్వ డిజిటల్ చీఫ్ డైరెక్టర్ గుర్రంపాటి దేవేంద్ర రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని గురువారం టీడీపీ నాయకులు జహంగీర్ బాషా, కొత్తపు మునిరెడ్డి, సుబ్బారెడ్డి, కె.సుబ్బారెడ్డి, సమ్మెట ఐజ య్య, వల్తాటి దానంలు బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిజిటల్ వింగ్ చీఫ్ డైరెక్టర్ దేవేంద్ర రెడ్డి మాజీ మంత్రి నారా లోకేష్‌పై సామాజిక మాధ్యమాల వేదికగా అసత్య ప్రచారాలకు పాల్పడడం సరి కాదన్నారు. నందమూరి ఆడపడుచు ఉమా మహేశ్వరిని కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న నందమూరి నారా కంటమనేని కుటుంబాలను ఓదార్చాల్సింది పోయి అసత్య ప్రచారాలకు పాల్పడడం అమానుషం అన్నారు. ఇకనైనా చేసిన తప్పుడు ప్రచారానికి ప్రయాచిత్తంగా నందమూరి నారా కంటమనేని కుటుంబాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## బోధనలో నూతనత్వం అవసరం: డీఈఓ



రాయచోటి, ఆగస్టు 04 ప్రభాతవార్త :

తరగతి గది నందు ఉపాధ్యాయుల బోధనలో నూతనత్వం అవసరమని అన్నమయ్య జిల్లా డీఈవో ఎద్దుల రాఘవరెడ్డి తెలిపారు. సాల్ట్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో "తరగతిగది బోధన - పర్యవేక్షణ" అనే అంశంపై ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు 9 రోజుల శిక్షణా కార్యక్రమం స్థానిక డైట్ విద్యా కేంద్రం నందు గురువారం నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఈఓ మాట్లాడుతూ తరగతిగది నందు బోధనాభ్యాసనలో పర్యవేక్షణ అనేది చాలా కీలకమైన అంశం అన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశంలోని భావనలను బోధించేటప్పుడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. తరగతి గదిలో జరిగే బోధనాభ్యసన గురించి ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. పాఠశాల నందు కల తరగతి గదుల అభ్యసన కార్యక్రమాలలో ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్స్ శివ భాస్కర్, చాన్ బాష , నాగరాజు, వై సి రెడ్డప్ప రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ అబ్బవరం హరిబాబు, మహేశ్వరయ్య, రామాంజులు, నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లిలోని ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రేఖ తెలిపారు. పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో చేరవచ్చన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని కోరారు.

## ప్రతిఒక్క భారతీయుడు జెండా గురించి తెలుసుకోవాలి

వైసిపి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి

చిట్వేలి, ఆగస్టు 4 ప్రభాతవార్త

భారతదేశంలో ప్రతిపౌరుడు మన జాతీయ జెండా గురించి తెలుసుకోవాలని భారతజాతి ఔన్నత్యాన్ని చాటాలని చిట్వేలి మండల వైసిపి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ పింగళి వెంకయ్య భారతజాతికి అందించిన మువ్వన్నెల జెండా దేశానికే గర్వకారణమన్నారు. భారతదేశ జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్యను స్మరించుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైన సందర్భంగా జాతీయ జెండా గురించి విపులంగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భారతదేశంలో జరుగుతున్న ఆజాదిక అమృత్ మహోత్సవంలో మనదేశ గొప్పతనాలను చాటి చెప్పాలన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో జాతీయ జెండాపై కార్యక్రమాలు నిర్వహించడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈనెల 1 నుండి 15 వరకు జాతీయ జెండా గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈనెల 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రతిఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరం



కొండాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త :

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరం అని కొండాపురం ప్రభుత్వ వైద్యురాలు సుజాత అన్నారు. గురువారం కొండాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆశ కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరూ శ్రేయస్కరంగా ఉంటారన్నారు. అలాగే ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆగస్టు 15 నుంచి ప్రారంభమయ్యే ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం గురించి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో యుక్త వయసులో రక్తహీనతను నివారించడం, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం ఆవశ్యకత గురించి వివరంగా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండాపురం ఎంఈవో ఓబులేసు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వంక ఉధృతిలో చిక్కిన బాధితులను కాపాడిన పోలీసులు



వీరపునాయునిపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త :

వీరపునాయునిపల్లె మండలంలోని ఓబుళరెడ్డిపల్లె వంకకు గురువారం వరద ఉధృతి ఎక్కువైంది. ఈ సమయంలో గొర్రెల మేతకు వెళ్తున్న బాల మునీంద్ర యాదవ్, ఆవుల ఎర్రన్నలు నీటిలో చిక్కుకున్నారు. ఈ విషయంలో గ్రామస్థులతో పాటు పోలీసు ఉన్నతాధికారులకు తెలిసింది. దీంతో జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఫైర్, రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు శ్రమించారు. రబ్బరు బోటు, లైఫ్ జాకెట్లు, రోప్ సాయంతో బాల మునీంద్ర యాదవ్, ఆవుల ఎర్రన్నలను ఒడ్డుకు చేర్చారు. తమను కాపాడిన అధికారులకు బాధితులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల రూరల్ సీఐ రవీంద్రనాథరెడ్డి, వీఎన్‌పల్లె ఎస్సై రాజారమేష్, వేంపల్లె, ప్రొద్దుటూరుకు చెందిన అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన బి.కె.వెంకటేశ్వర్లు



పులివెందుల, ఆగస్టు 4, ప్రభాతవార్త :

పులివెందుల రెవెన్యూ డివిజన్ అధికారిగా బి.కె.వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కార్యాలయ పరిధిలోకి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే తమ ఉద్దేశ్యమన్నారు. ఇదివరకు ఇక్కడ ఇన్‌ఛార్జి ఆర్డీవోగా పనిచేసిన శ్రీనివాసులుతో ఆయన ఇక్కడి విషయాలపై చర్చించారు. అనంతరం వేంపల్లె పాపఘ్నినది పరివాహక ప్రాంతాల్లో కొట్టుకుపోయిన రోడ్డు నిర్మాణాలను వారు పరిశీలించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పులివెందులకు వచ్చి నూతన ఆర్డీవోను సన్మానించారు.

## ఓటరుకు ఆధార్ అనుసంధానం చేయాలి



దువ్వూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఓటుకు సంబంధించి ఓటరు ఆధార్ కార్డును అనుసంధానం చేయాలని మండల తహసీల్దారు రమకుమారి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో బీఎల్ఓల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల జాబితా విషయంలో కొన్ని మార్పులు తీసుకొచ్చారని, అందులో భాగంగా ఆధార్ కార్డును అనుసంధానం చేయడం ప్రధాన అంశమన్నారు. బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరుకు చెందిన ఆధార్‌ను సేకరించాలని తెలిపారు. ఓటు నమోదు సమయంలో ఓటు హక్కు కలిగిన వారికి ఆధార్ కార్డు కచ్చితం కాదని, అయితే ఎన్నికల అధికారి సూచించిన ఇతర వాటిని కూడా పరిగణలోకి తీసుకోవచ్చన్నారు. అందువల్ల బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితాలోని పేర్లు గుర్తించి వాటి ఆధార్‌లు సేకరించాలన్నారు. అందుకు రాజకీయ నేతల సహకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు షఫీ, ఆర్ఐ బాల నారాయణస్వామి, వీఆర్వోలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి : ఏపీజీబీ బిజినెస్ కరస్పాండెంట్లు



కడప కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ)లో ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న బిజినెస్ కరస్పాండెంట్లకు న్యాయం చేయాలని 12 జిల్లాల బిజినెస్ కరస్పాండెంట్లు డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండు నుంచి ఏపీజీబీ ప్రధాన కార్యాలయం వరకు సుమారు 600 మంది కరస్పాండెంట్లు ర్యాలీ చేపట్టారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఏపీజీబీ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్లు గంగయ్య, శ్రీదేవి, హనుమంత్ రెడ్డి, చాంద్‌బాషా, సాయిరాంలు మాట్లాడుతూ అకౌంట్‌లో ఓపెనింగ్, ఆర్డీ అకౌంట్లు, లోన్ రికవరీ చేయడం, డిపాజిట్లు సేకరణ, ఏటీఎం కార్డులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేస్తూ బ్యాంకు అభివృద్ధికి పాటుపడుతూనే ఉన్నామన్నారు. రూ.5100 ప్రతి నెలా ఇస్తామన్నారు. కానీ ఇంత వరకు ప్రతి నెల రూ.2250 చెల్లించడం దారుణమన్నారు. తక్షణమే పాత జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, ఒంగోలు ఏపీజీబీ బిజినెస్ కరస్పాండెంట్లు ధనుంజయ, గంగాధర్ నాయక్, కొండల్, భయ్యారెడ్డి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



దువ్వూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని రసాయనిక ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రసాయనిక ఎరువుల శాంపిల్స్ సేకరించి ప్రయోగశాలకు పంపుతున్నట్లు తెలిపారు. దీని వల్ల నాణ్యత ఎంత మేర ఉందనే విషయం తెలుస్తుందన్నారు. అలాగే రసాయనిక ఎరువుల డీలర్లు ఎరువులు అమ్మే సమయంలో రైతులకు తప్పక రషీదులు ఇవ్వాలన్నారు. అలాగే ఈ మిషన్‌లో కూడా నమోదు చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్లను ఖచ్చితంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏవోలు పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానాస్పదంగా మృతి

విష ప్రయోగమంటున్న బంధువులు, కేసు నమోదు చేసిన పోలీసులు



ఓబులవారిపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం చిన్నంపల్లె పంచాయతీ లింగిరెడ్డిపల్లె అరుంధతీవాడకు చెందిన పల్లిపోగు శ్రీనివాసులు (38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆయన భార్య అరుణ బుధవారం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వ్యక్తి అదృశ్యం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం గాలిస్తుండగా మృతదేహాన్ని పోలీసు జాగిలాలు గుర్తు పట్టాయి. దీంతో పోలీసులు అనుమానాస్పద వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసి శవపరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనుమానంగా ఉన్న కొంత మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో కొందరు అతనికి సంబంధించిన స్నేహితులు, మరికొంత మంది గ్రామస్థులు ఏదైనా ద్రవంలోనూ, ఆహారంలోనూ విషం కలవడం వల్ల మృతి చెంది ఉంటారని పలువురు ఆరోపిస్తున్నారు. పూర్వపరాలు తెలియాల్సి ఉంది మృతుడు శ్రీనివాసులు మృతి చెందిడంతో గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 25 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

పులివెందుల, ఆగస్టు 4, ప్రభాతవార్త :

పులివెందులలో బుధవారం అర్ధరాత్రి శ్రీవాసవి కల్యాణ మండపం సమీపంలోని జూద స్థావరంపై దాడులు చేసి 25మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గోపీనాథరెడ్డి తెలిపారు. జూదం ఆడుతున్న పెద్దజూటూరుకు చెందిన అన్నారెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు 24మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.72వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

## సానపురెడ్డి గోపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

ఉపాధ్యాయుడిగా, వైద్యుడిగా గోపాల్‌రెడ్డి సేవలు అభినందనీయం - ఏపీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు చొప్పా గంగిరెడ్డి





గోపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తిరుపతి ఎస్పీ

బద్వేలు అర్బన్, ఆగస్టు 04 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని బోవిళ్ళవారిపల్లెలో నివాసం ఉంటున్న దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయం అని ఏపీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు చొప్పా గంగిరెడ్డి, చొప్పా లక్ష్మీకరరెడ్డి, యల్లారెడ్డి, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, గుంటూరు విజిలెన్స్ ఎస్పీ మాధవ రెడ్డి, గూడూరు డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమీషనర్ మోహన్‌తో పాటు పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులు అన్నారు. గురువారం బోవిళ్ళవారిపల్లెలో విశ్రాంత ఉపాధ్యా యుడు సానపురెడ్డి గోపాల్ రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమాన్ని వారి కుమా రులు, అరబిందో స్పెసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సానపురెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాధాకృ ష్ణారెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన బద్వేలు మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ కల్లూరు రమణా రెడ్డి, ఏపీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు చొప్పా గంగిరెడ్డి, చొప్పా లక్ష్మీకర రెడ్డి, యల్లారెడ్డి, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, గుంటూరు విజిలెన్స్ ఎస్పీ మాధవ రెడ్డి, గూడూరు డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమీషనర్ మోహన్‌లు మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్ రెడ్డి ఉపాధ్యాయుడిగా బద్వేలు పట్టణ, పరిసర ప్రాంతాలలో 30 సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించి, విధి నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి చిన్న మచ్చ లేకుండా అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన వద్ద చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు అనేక రంగాలలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. అలాగే ఉపాధ్యాయుడిగానే కాకుండా వైద్యుడిగా గత 40 సంవత్సరాల నుండి బద్వేలు ప్రాంతంలో ఎక్కడ ఎవరైనా ప్రమాదాలకు గురై కాళ్ళు, చేతులు గాయపడిన వారికి మెరుగైన వైద్యం చేసి, పిండి కట్టు కట్టి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా ఎంతో మందికి సేవలందించారన్నారు.

మంచితనానికి మారుపేరుగా కల్మషం ఎరుగని మంచి మనసుతో, ఆప్యాయత, అనురాగాలతో ఎదుటి వారి మొఖంలో చిరునవ్వు లు పూయిస్తూ అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. అనంతరం భారీ స్థాయిలో ఇరు రాష్ట్రాల నుండి పలువురు నాయకులు, కాంట్రాక్టర్లు, అధికారులు, బద్వేలు ప్రాంత ప్రజలందరూ పాల్గొని వారికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.పి.పట్నాయక్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ డా॥ మునెయ్య, డా॥ చంద్రహాసన్ రెడ్డి, కె.వి.నారాయణ, వ్యవసాయాధికారి శివరామి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్, వాకమళ్ళ రంగారెడ్డి, ఆర్టీసి కండక్టర్ మణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.